హెచ్‌సీయూ కేవీలో రక్తదాన శిబిరం

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: హెచ్‌సీయూలోని కేంద్రీయ విద్యాలయలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో ఉపాధ్యాయులు, సిబ్బందితో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు రక్తదానం చేశారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో మొత్తం 60 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఐపీఎంవారికి అంద జేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహ్మద్ మసూద్‌అలీ, హెచ్‌ఎం నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి

రేపటి నుంచి జీహెచ్‌ఎంసీ ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలు

చందానగర్: ఈ నెల 18, 19 తేదీల్లో జీహెచ్‌ఎంసీ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు చందానగర్ కీజీఆర్ స్టేడియంలో జరగనున్నాయి. ఈ టోర్నమెంట్ 17వ జీహెచ్ కేటగిరీలోని జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రారంభమవుతుంది. అండర్ 13, 15, 17, 19 విభాగాల బాలుర, బాలికల సింగిల్స్, డబుల్స్ పోటీలు మూడు కీజీఆర్ ఇండోర్ స్టేడియంలోని కోర్టుల్లో లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయని కోచ్ మహేష్ చెప్పారు.

వరద ముంపుపై శాశ్వత చర్యలేవీ?

అమీన్‌పూర్ రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు

● రాజేందర్‌రెడ్డి కాలనీవద్ద రహదారిపై వరద ముంపు సమస్య వేధిస్తోంది. వానకాలం మొదలైతే చాలు.. అమీన్‌పూర్ వెళ్లే ప్రధాన మార్గంలో వరద తాకిడితో వాహనదారులు అవస్థలు పడాల్సి వస్తోంది. రోడ్డు కోతకు గురై రాకపోకలు నిలిచిపోవాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. జీహెచ్‌ఎంసీ ఏటా తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నా.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఏటా రోడ్డు కోత.. తప్పని తిప్పలు

చందానగర్, న్యూస్‌టుడే

● అమీన్‌పూర్ ప్రధాన రహదారిపై వరద ముంపు సమస్యతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో భక్షకుంట వెదుపులోకి వరద నీరు భారీగా చేరుతోంది. ఉయిగు పడ్డవ్వగా లేక రాజేందర్‌రెడ్డినగర్ కాలనీ నుంచి అమీన్‌పూర్ రోడ్డు మీదుగా ప్రవహిస్తోంది. ఇటీవల వర్షాలు భయస్తుందతంలో నీటి ప్రవాహం పెరిగి సమస్య పునరావృతమవుతోంది. ఈ మార్గంలో వాహనదారులు ఇక్కడికి రాగానే ఆగి మెల్లగా వెళ్లాల్సిన పరిస్థితి. వరద నీరు ఉద్ధృతంగా రావడంతో రోడ్డు కోతకు గురవుతోంది. గత ఏడాది జులు వాహనాల సంచారానికి అష్టకష్టాలు పడ్డాయి. వర్షాలు తగ్గిన అనంతరం జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు మళ్లీ మీటీరోడ్డు చేయించారు. ఇలా ఏటా ఇదే సమస్య పునరావృతమవుతోంది. శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. లేనిపక్షంలో రెడ్డికాలనీ వైపు వరద పెరిగే ప్రమాదం ఉంది.

వరదను మళ్లించాల్సిన కాలువ

వరద కాలువకు మళ్లింపు చేయవచ్చు..

భక్షకుంటనుంచి వచ్చే వరద నీరు ప్రస్తుతం కాలనీ నివాసాల మధ్యనుంచి వస్తోంది. వాస్తవానికి పది అడుగుల నాలా ఉన్నా పూర్తి స్థాయిలో కాలువను మెయిన్ రోడ్డువరకు అభివృద్ధిచేయలేదు. గతంలో ఉన్న వరద కాలువను ప్రస్తుతం కాలనీ వరదాపు లతు వరద విద్యింపాదు. అక్కడినుంచి అమీన్‌పూర్‌వైపు జీహెచ్‌ఎంసీ పరిధి ప్రాంతం దాకా మళ్లీ వరద కాలువ విస్తరణ దిశగా జీహెచ్‌ఎంసీ దృష్టి సారించాల్సింది. చెరువు నుంచి వచ్చే నీరంతా వరద కాలువకు అనుసంధానమైతే పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారమయ్యే అవకాశాలున్నాయి. దీంపై ఇంజినీరింగ్ విభాగం అధికారులు శ్రేతస్థాయిలో పరిశీలించి రోడ్డు వరద తాకిడికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాహనాల రద్దీ ఎక్కువే..

చందానగర్ నుంచి అమీన్‌పూర్ మండలాంకి వెళ్లే ప్రధాన మార్గాల్లో ఇదీ ఒకటి. చందానగర్ చెంతనే ఉండటంతో అమీన్‌పూర్ వైపు ప్రాంతమంతా వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో అటు వైపు వాహనాల సంచారం అధికంగా ఉంటోంది. శ్రీచైతన్య టెక్నో, సుధా ఎన్‌క్లేవ్‌నుంచి వాహనాల రద్దీ ఉంటుంది. అమీన్‌పూర్ వాసులు నిత్య అవసరాల రీత్యా వాణిజ్య కేంద్రంగా మారిన చందానగర్ రావాల్సిందే. గత ఏడాది రోడ్డు పూర్తిగా ధ్వంసంకావడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయిన దుస్థితి ఏర్పడింది. జలాంటి పరిస్థితులు భవిష్యత్తులో కొనసాగకుండా ప్రత్యామ్నాయం మాదాల్సిన ఉంది. జటీవల ఈ మార్గం 150 అడుగుల విస్తరణకు జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ తీర్మానం చేసి అమోదం తెలపడంతో త్వరితగతిన చర్యలు చేపట్టాలి.

వేర్వేరు కేసుల్లో ముగ్గురికి జైలు

మియాపూర్, న్యూస్‌టుడే: మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన మూడు వేర్వేరు కేసులకు సంబంధించి మియాపూర్‌లోని 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి. దుర్గాప్రసాద్ ముగ్గురికి జైలుశిక్ష జరిమానా విధించారు. మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో 2013లో కట్నం కోసం భార్యను వేధిస్తున్న కేసులో ఎస్.కె.ముసాబాబ్‌కు 14నెలల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధించారు. 2015లో మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్భంధనాలలో ఉన్న ప్రయత్న ఉద్యోగి విమలకు అబంతం కలిగించిన కేసులో జి.సోమేశ్వర్‌కు 6నెలల జైలుశిక్ష రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడటానికి కారణమైన కేసులో నరేష్ అనే వ్యక్తికి నెల జైలుశిక్ష, రూ.1500 జరిమానా విధిస్తు న్యాయమూర్తి తీర్పునిచ్చారు. మియాపూర్ పోలీసులు నమోదుచేసిన ఈ కేసులకు సంబంధించి విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్షలను ఖరారుచేశారు.

బాగుచేయరూ!

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: టీహెచ్‌ఈఎల్ రోడ్డు లింగంపల్లి బస్సాపు సమీపంలో నాలా పక్కన ఉన్న రక్షణ గోడ కూలిపోతోంది. ఇటీవల కురిసిన వర్షాలకి వరద నీటి కారణంగా నాలాలోకి కోత పడింది. ఈ నేపథ్యంలో రోడ్డు, రక్షణ గోడ పైతం కూలి పెద్ద గుంతలా మారింది. నిత్యం పండలాది వాహన ప్రయాణించే ఈ రోడ్డులో గుంత పడటం అందోళన కలిగిస్తోంది. ఈ మేరకు టిల్ టౌన్‌షిప్, పటాన్‌చెరు సర్కిల్ అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిఉంది.

ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం



అదృశ్యమైన మహిళ, పిల్లలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి అదృశ్యమైన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసు కథనం ప్రకారం.. గచ్చిబౌలి నానక్‌రాంగూడ రోడ్డు నెందిన వంజరపు రాధ(28) మోడ్రన్ కిచెన్ మరుబు మెస్తుంటుంది. తనిల 14వ తేదీన తన పిల్లలు ధన లక్ష్మి(7), సాయి(9)లతో కలిసి ఆమె బయటికి వెళ్లింది. ఎంతకీ ఆమె తిరిగి రాలేదు. ఆమె భర్త వి.రాము వారి కోసం వివిధ ప్రాంతాల్లో వెతికినా ఆచూకీలభించలేదు. ఆయన బుధవారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

మట్టి విగ్రహాల తయారీపై అవగాహన

మట్టి విగ్రహాల తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రతినిధి

మాదాపూర్ న్యూస్‌టుడే: మాదాపూర్‌లోని శిల్పారామంలో మట్టివినాయక విగ్రహాల తయారీపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పర్యావరణహితమైన పీఓపీ విగ్రహాల తయారీవిధానాన్ని సందర్శకులకు అవగాహన కల్పించారు. రీజనల్ డైరెక్టర్ అండ్ టెక్నికల్ డెవలప్‌మెంట్ సెంటర్, కేంద్ర జౌళిశాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రసాయనరంగులు ఉపయోగించి తయారుచేసే విగ్రహాలతో పర్యావరణానికి కలిగే నష్టాలపై సందర్శకులకు వివరించారు. మట్టి విగ్రహాలనే వేడుకల్లో వాడాలని సూచించారు. అనంతరం పలువురు సందర్శకులకు విగ్రహాలను ఉచితంగా అందజేశారు.

పోలీస్ భవన ప్రారంభానికి నేడు మంత్రుల రాక

గచ్చిబౌలి న్యూస్‌టుడే: గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ నూతన భవన సముదాయాన్ని గురువారం ప్రారంభించనున్నారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, పలి శాఖమంత్రి కేటీఆర్, డీజీపీ, అసుదాగ్ర్ర్ర